విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

నల్లరాళ్ల బారి నుంచి రక్షించండి మహాప్రభో !

విశాలాంధ్ర - రౌతులపూడి : రౌతులపూడి మండలంలోని ఎస్ పైడిపాల, మాతయ్యపేట, మల్లంపేట గ్రామాల నుండి నల్లరాయిని తరలిస్తున్న వాహనాల నుండి ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అధిక సంఖ్యలో భారీ వాహనాలు పరిమితికి మించి రాయిని నింపుకొని రోడ్లపై వెళ్లేటప్పుడు పెద్ద పెద్ద బండరాళ్లు రోడ్లమీద పడి అనేక ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. మల్లంపేట గ్రామం నడిరోడ్డు పై పెద్ద బండరాయి పడిన సంఘటన ఇంకా మరవకముందే గిడజాం గ్రామంలో ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద బండరాళ్లు అధిక సంఖ్యలో పడటంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రాళ్లు పడుతున్న సమయంలో ఇద్దరు తృటిలో ప్రమాదం నుండి తప్పించుకుని ఊపిరి పీల్చుకున్నారు. దీంతో గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి కొంతసేపు వాహనాలను నిలిపివేశారు. ప్రజల ప్రాణాలు అంటే బొత్తిగా విలువ లేకుండా పోయిందని, అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడం వల్లే క్వారీ నిర్వాహ కులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మైనింగ్ విభాగం వారు కానీ, విజిలెన్స్ వారు గాని నామమాత్రపు తనిఖీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

హెూంగార్డుల కుటుంబ సభ్యులకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - కాకినాడ : హెూంగార్డులుగా సేవలందించిన వారి కుటుంబ సభ్యులకు చెక్కులను జిల్లా ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబు పంపిణీ చేశారు. కాకినాడ జిల్లాలో హెూంగార్డులుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన, విధి నిర్వహణలో అకాల మరణం చెందిన సిబ్బంది కుటుంబ సభ్యులకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా నగదు చెక్కులను పంపిణీ చేశారు. హెూంగార్డులుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన హెచ్‌జి-481 వెంకటరమణ, హెచ్‌జి-258 సిహెచ్ భాస్కరరావులకు వరుసగా రూ.4,45,880లు, రూ.4,48,720ల చెక్కులను విధి నిర్వహణలో అకాల మరణం పొందిన హెచ్‌జి-1035 ఎం. శివకాళీ ప్రసాద్ భార్య రామ తులసి, హెచ్‌జి-14 వి. గోవిందరాజు భార్య వి. వెంకటలక్ష్మిలకు రూ.2,14,420లు, రూ.2,13,000లు చెక్కులను ఎస్పీ అందజేశారు. ఈ నగదును జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డులు ఒకరోజు వేతనం కంట్రిబ్యూషన్ ద్వారా సమకూర్చారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ పరిపాలన పి శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెంకట అప్పారావు ఉన్నారు.

సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర - తాళ్లపూడి : ఆయుష్మాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో పెద్దేవం పంచాయతీ దగ్గర సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలకపల్లి పి. ఎచ్ .సి డాక్టర్ మైఖేల్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు కనీసం ఓ అరగంట పాటు సైకిలింగ్ చేయటం ఆరోగ్యానికి ఎంతో మేలని, చిన్న పెద్ద అంతా సైకిల్ తొక్కడం వలన బిపి, షుగర్, గుండె జబ్బులు, కీళ్లవాతం వంటి జబ్బులు దూరం అవుతాయని అన్నారు. ప్రజలందరూ సైకిలింగ్ ద్వారా ఆరోగ్య వంతులవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎచ్.సి లు శాస్త్రి, సుదర్శన్, మలకపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మైఖెల్, సచివాలయ కార్యదర్శి వై.అలేఖ్యసువర్చల, పి. మంగతాయారు, ఎచ్. ఎస్ కృపావరం, ఏ.ఎం.ఎం లు, ఆశా వర్కర్లు , పెద్దేవం హై స్కూల్ డ్రిల్ మాస్టర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సైకిల్ ర్యాలీ సచివాలయం దగ్గర నుంచి సినిమా హాల్ సెంటర్ వరకు నిర్వహించారు.

ఆరోగ్య మేళా

విశాలాంధ్ర - తాళ్లపూడి : ఆయుష్మాన్ భారత్ -ఆరోగ్య మేళా లో భాగంగా తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సైకిల్ ఫర్ హెల్త్ ర్యాలీ ని తాళ్లపూడి సర్పంచ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీలేఖ, సైకిల్ ర్యాలీని నిర్వహించారు. సైకిల్ తొక్కండి ఆరోగ్యాన్ని కాపాడుకొండి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సైకిల్ తొక్కటం వల్ల కలిగే ప్రయోజనాలు వైద్యాధికారి పి.అన్నపూర్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఆషా బేగం, ఫీమేల్ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల బెడద నుంచి కాపాడాలి

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్ళపూడి మండలం లో దోమల బెడద పెరిగి పోవటం తో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఫాగింగ్ మిషన్ల పనితనాన్ని పరిశీలించారు. గత 3 నెలలుగా మండలం లోని అన్ని గ్రామాల్లోనూ దోమల బెడద విపరీతంగా పెరిగింది. ప్రజలంతా లబోదిబో అనటం తప్ప చేయగలిగిందేమి లేదనుకుని దోమలనుంచి తప్పించుకునేందుకు ప్రత్యామ్నాయాలు వెతుక్కుంటున్నారు. ఈ సందర్భంలోనే అధికారులు దోమల సమస్య పరిష్కారానికి ఫాగింగ్ మిషెన్లు కు పని కల్పించాలని భావించారు. సంవత్సరం క్రిందట కొన్ని సచివాలయాలకు మిషన్లు చేరినా నేటికి వినియోగం లోకి రాలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో మిషన్లు బయట పెట్టక తప్ప లేదు. కాగా గతం లో మండలం లోని 8 సచివాలయాలకు మాత్రం మిషెన్లు రాగా మిగతా మూడు ఇటీవల వచ్చాయి. ఈ మేరకు వీటి నిర్వహణ పై సిబ్బంది కి శిక్షణ ఇచ్చారు. ఇకపై దోమలపై పోరాటం చేస్తామంటున్నారు పలుగ్రామాల అధికారులు, పాలకులు.

సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర -దేవరపల్లి: సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యానికి అన్ని విధాలుగా ఎంతో మేలు చేకూరుతుందని గౌరీపట్నం ప్రభుత్వ వైద్యాధికారిణి టి. సూర్య కళ అన్నారు. మంగళవారం గౌరీపట్నం పిహెచ్ సి పరిధిలోని ఐదు సబ్ సెంటర్లలో హెల్త్ మోర్ కార్యక్రమాన్ని నిర్వహించి 12 రకాల వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులు వైద్య సిబ్బంది సంయుక్తంగా భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయి అన్నపూర్ణ, ఉప సర్పంచ్ ఆంద్రు రమేష్ బాబు, ఎస్ వి రమణ, ఎ. శ్రీకృష్ణుడు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గంలో ఈనెల 15,16 తేదీల్లో పర్యటించనున్న నేపథ్యంలో జగ్గంపేట నియోజకవర్గ చంద్రబాబు పర్యటన పరిశీలకులుగా నియమితులైన రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కలిసి మంగళవారం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లును పరిశీలించారు. బాహుబలి ఎద్దులతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఎడ్ల బండిని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ రాక్షస పరిపాలనలో ప్రజలందరూ ఇదేం కర్మ రా రాష్ట్రానికి అని బాధపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కన్నబాబు, కొత్త కొండబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, దాపత్తి సీతారామయ్య, కుదపవాసు, మండపాక అప్పన్న దొర, కురుమళ్ళ నాగేశ్వరరావు, వై బోగుల శ్రీనివాస్ యాదవ్, గల్లా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోని నీటివనరులతో సాగు

జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : అందుబాటులో ఉన్న జల వనరుల సమర్ధ వినియోగం ద్వారా కాకినాడ జిల్లాలో సాగులో ఉన్న రబీ పంటలకు నీటి ఎద్దడి లేకుండా కాపాడేందుకు గోదావరి డెల్టా తూర్పు డివిజన్, కాకినాడ డ్రైనేజి డివిజన్, ఏలేరు డివిజన్‌ల పరిధిలోని డ్రెయిన్ల పై క్రాస్ బండ్ల ఏర్పాటు, కాల్వల నుండి మోటార్లతో లిఫ్టింగ్, వీడ్ తొలగింపు కొరకు 742.81 లక్షల నిధులతో 101 పనులు చేపట్టేంకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం, నిధులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు గోదావరి తూర్పు డివిజన్ పరిధిలో మొత్తం 43 పనులకు 338.23 లక్షలు నిధులు మంజూరయ్యాయని తెలియజేసారు. ఇందులో భాగంగా కొంగోడు, పెద్దాపురప్పాడు, యండమూరు, రాపూరు, జగన్నాయకపూర్, భీమనకర్ర, కరప బోది, సంపర బోది, కేఎంజే కెనాల్,దుగ్గుదూరు, ఉప్పుమిల్లి, కాజులూరు, జగన్నాధగిరి, వెల్ల సౌత్, కోలంక, దంగేరు, తొస్సిపూడి, బిక్కవోలు ఛానల్ల నుండి మోటార్ల నుండి లిఫ్ట్ చేసేందుకు నిధులు మంజూరైనట్టు తెలిపారు. పెద్దాపురం ఏలేరు ఇరిగేషన్ డివిజన్ పరిధిలోని 18 పనులకు గాను 68.58 లక్షలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఇందులో భాగంగా పిఠాపురం-1, గొల్లప్రోలు, లొద్దులపాటి కాల్వ, గొర్రిఖండి, పాటికాల్వ, వీర్రాజు కాల్వ, ఉబండ డ్రెయిన్, ఉప్పుటాంకు స్లూయిస్, ఆర్.ఆర్.బి టాంక్ ఆఫ్ టేక్ స్లూయిజ్లు, పిబిసి పరిధిలోని పాత ఏటి కాల్వ, వాలుగు కాల్వలలో తూటు, గుర్రపుడెక్క వీడ్ తొలగింపు, గుమ్మిడిగడ్డ, నడిమేరు రిగ్యులేటర్, పాటి కాల్వ, వెస్ట్ ఏలేరు డ్రెయిన్, నాగులపల్లి కళింగల, తమ్మవరం శివారు కళింగల, ఆర్.ఆర్.బి. సర్ ప్లస్ వియెర్-1,2, ఉప్పుటాంకు వియర్, నక్కలఖండి డ్రెయిన్ లపై క్రాస్ బండ్ల ఏర్పాటు, పిబిసి మెయిన్ కెనాల్ రైట్ సైడ్ గట్టు పటిష్టీకరణ, గొల్లప్రోలు వద్ద నక్కలఖండి డ్రెయిన్ గండి పూడిక నిమిత్తం ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కాకినాడ డ్రెయినేజి డివిజన్ పరిధిలో మొత్తం 40 పనులకు 336 లక్షలు నిధులు మంజూరైనట్టు తెలిపారు. ఇందులో భాగంగా వెస్ట్ ఏలేరు మేజర్ డ్రయిన్, కైకవోలు, గాదేరు, తూటేరు, భావరం,మామిడికట్ట, పెదపూడి సెక్షన్-2, అనపాలమ్మ మీడియం డ్రెయిన్, చెంబాడ మైనర్, రెల్లుబాడవ మైనర్, చోడివరం మీడియం, తాడిపల్లి మీడియం, పాతర్లగడ్డ మీడియం, తూరంగి మైనర్, నడకుదురు మైనర్, పెనుగుదురు మైనర్, సహపురం మీడియం, కరప మైనర్, కాండ్రంగుల మైనర్, చినమామిడాడ మీడియం, చింతపల్లి మైనర్, టిబి మైనర్, రాజు మీడియం, యండమూరు మీడియం, వెంకటేశ్వర్లు మైనర్ తదితర 40 డ్రయిన్లపై క్రాస్ బండ్ల ఏర్పాటు పనులు మంజూరయ్యాన్నారు. ఈ పనులన్నింటినీ సత్వరం చేపట్టి రైతుల రబీ పంటలకు సాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

నాడు-నేడు నిధులు స్వాహా

విశాలాంధ్ర - ముమ్మిడివరం : రాణేలంక జడ్పీహైస్కూల్ కు సంబంధించి నాడు నేడు పనుల్లో అవకతవకలు జరిగాయని, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాణేలంక హై స్కూల్‌కి 63 లక్షల రూపాయలు నాడు నేడు పనులు కింద నిధులు మంజూరయ్యాయి. పనులు నిమిత్తం తొమ్మిది లక్షల 36 వేల బిల్లులు మంజూరయ్యాయి. అందులో 2 లక్షల 69 వేల 429 రూపాయలు స్కూలుకి గ్రిల్స్ నిమిత్తం బిల్లులు చేశారు. గ్రిల్స్ ఏర్పాటు నిమిత్తం బొక్క వెంకటేష్ అనే వెల్డర్‌కి ఆ పనులు అప్పజెప్పారు. ఆ పనుల నిమిత్తం రప్పించిన ఐరన్ ఎనిమిది వందల కేజీలు మాయమైంది. ఈ విషయం మీద హైస్కూల్ హెడ్ మాస్టర్‌ని ప్రశ్నించగా ఐరన్ వెల్డర్ మాకు తెలియకుండా ఎనిమిది వందల కేజీలు ఐరన్ దొంగిలించారని, ఈ విషయం మాకు గాని చైర్మన్‌కు గాని తెలియదని, ఈ ఐరన్ గురించి వెల్డర్ తో మాట్లాడగా ఐరన్ వేరే పనుల నిమిత్తం నేను తీసుకున్నానని, వెంటనే ఐరన్ రికవరీ చేస్తామని తెలిపాడని పేర్కొన్నారు.

నాణ్యమైన పొగాకుతో గిట్టుబాటు ధర

విశాలాంధ్ర - గోపాలపురం : పక్వానికి వచ్చిన పొగాకు ఆకులను రెలిచి నాణ్యమైన పొగాకు ఉత్పత్తుల ద్వారా గిట్టుబాటు ధర సాధించా లని గోపాలపురం పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారి ఎం. ఆదిశేషయ్య కోరారు. మంగళవారం స్థానిక సాయి బాబా మందిరం వద్ద టొబాకో బోర్డు ఆధ్వర్యంలో వర్జీనియా పొగాకులో ఉత్తమ యాజమాన్య పద్ధతిలో పై ఆదర్శ గ్రామం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ కనుగుణంగా నాణ్యమైన పొగాకు ఉత్పత్తుల ద్వారా గిట్టుబాటు ధరలు సాధించాలని కోరారు. ఐటీసీ మేనేజర్ యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ క్యూరింగ్ గ్రేడింగ్ బేళ్ళ తయారీలో అన్యపదార్థాలు లేకుండా చూడాలని కోరారు. జీపిఐ మేనేజర్ ఎల్.రవి మాట్లాడుతూ బేళ్ళ తయారీలో తగినంత తేమశాతం మాత్రమే ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ప్రతినిధి రాజు సహాయ వేలం నిర్వహణ అధికారిని హేమస్మిత గోపాలపురం సొసైటీ చైర్మన్ కోసం రామ్మోహన్ రెడ్డి రైతులు ముల్లంగి శ్యాంసుందర్ రెడ్డి వింత అమర ప్రసాద్ రెడ్డి అప్పిరెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

విశాలాంధ్ర - కాజులూరు : కాజులూరు మండలం దుగ్గుదుర్రు శివారు రాచబంధ పంటపొలాల్లో మంగళవారం అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతిచెందాడు. మృతుడు కోనసీమజిల్లా కె గంగవరం మండలం తాళ్ళపూడి గ్రామ శివారు అంబేద్కర్ నగర్కు చెందిన కాటే కళ్యాణ్ (25)గా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్న కాటే కళ్యాణ్ గత ఏడవ తేదీన గ్రామానికి వచ్చాడు. తెలిసినవాళ్ళ పెళ్లికి వెళుతున్నానని చెప్పి సోమవారం రాత్రి ఇంటి నుంచి వచ్చిన కళ్యాణ్ మంగళవారం ఉదయం దుగ్గుదుర్రులో శవమై కనిపించాడు. పొలాల్లో పంపుసెట్టు నుంచి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్టు స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న కాకినాడ రూరల్ సీఐ కె శ్రీనివాస్, గొల్లపాలెం ఎస్సై ఎం. తులసీరామ్లు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ సహకారంతో సంఘ టనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వరి పొలాల్లో ఎలుకల నిర్మూలనకు పలువురు రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు తగులుకుని కళ్యాణ్ మృతి చెంది ఉండవచ్చునని పలువురు అనుమానం వ్యక్తం చేస్తుండగా ఉద్దేశపూర్వకంగా హత్యచేసి శవాన్ని పంటపొలాల్లో పడవేసి ఉండవచ్చునని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గొల్లపాలెం ఎస్సై ఎం. తులసీరామ్ తెలిపారు.

సిల్టు తొలగింపు పనులు పర్యవేక్షించిన ఎడిసి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మంగళ వారం నగరంలో పూడికతీత పనులను పర్యవేక్షిం చారు. ఎనిమిదవ సర్కిల్ పరిధిలోని సినిమా రోడ్డు, మార్కెట్ ట్యాంక్ ప్రాంతాలలో పర్యటించిన ఆయన సిల్టు తొలగింపు పనులు జరుగుతున్న తీరును పరిశీలిం చారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి, శానిటరీ సూపర్వైజర్ రాంబాబులకు సూచనలిచ్చారు. మరికొన్ని ప్రాంతాలలో పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. తడి-పొడి చెత్తను విభజించి ఇస్తున్న విధానాన్ని, వేరువేరుగా సేకరిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీసీ నాగ నరసింహారావు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో అత్యంత కీలకమైన పారిశుద్యం విషయంలో సిబ్బంది మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా ఇళ్లల్లోని చెత్తను రోడ్ల పైన, డ్రైనేజీలలోను వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలా వేస్తే చర్యలు తీసుకుంటామని, పెనాల్టీలు కూడా విధిస్తామన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలు, పారిశుద్ధ్య విభాగం సమన్వయంతో పని చేసినప్పుడే మెరుగైన పారిశుధ్య నిర్వహణ సాధ్యమని ఏడిసి స్పష్టం చేశారు. అప్పుడే కాకినాడ నగరాన్ని స్వచ్ఛ కాకినాడగా తీర్చిదిద్దగలమన్నారు. ఆయన వెంట పారిశుద్ధ్య విభాగానికి చెందిన పలువురు సిబ్బంది కూడా ఉన్నారు.

వయో వృద్ధుల చట్టం-2007పై విస్తృత అవగాహన కల్పించాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : వయో వృద్ధుల చట్టం-2007పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ, హెల్ప్ ఏజ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన వయో వృద్ధుల చట్టం-2007పై ప్రత్యేక అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విభిన్న ప్రతిభావంతులు, రెవెన్యూ, పోలీస్, వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం 2007 సంవత్సరంలో వయోవృద్ధులు చట్టం చేసిందన్నారు. ఈ చట్టంపై మరింత విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టరు తెలిపారు. ఇందుకు క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీసు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో కృషిచేయాలన్నారు. వయోవృద్ధుల సమస్యలు, పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ - 14567 ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చున్నారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ నెంబర్‌ను ఉపయోగించుకోవచ్చని, హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ వయోవృద్ధుల సమస్యలపై సరైన మార్గనిర్దేశం చేస్తుందని కలెక్టరు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరు హెల్ప్ ఏజ్ ఇండియా రూపొందించిన ఎల్డర్ లైన్ జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ పోస్టర్ ను విడుదల చేశారు. హెల్ప్ ఏజ్ ఇండియా ప్రతినిధులు పీపీటీ ద్వారా అధికారులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, కాకినాడ కమిషనర్ కె.రమేష్, ఆర్డీవో బీవీ రమణ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతా దేవి, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రెసిడెంట్ వెంపర్ల నారాయణ మూర్తి, కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రెసిడెంట్ బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సభ్యులు రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, ఎల్డర్ లైన్ ప్రతినిధి పుష్పాంజలి, హెల్ప్ ఏజ్ ఇండియా ప్రతినిధి మృణాల్ ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

ఓబీసీ సర్టిఫికెట్లకు ఎన్ని ఇక్కట్లో!

శెట్టి బలిజ కులస్తులకు తప్పని పాట్లు

విశాలాంధ్ర - కాట్రేనికోన : సామాజిక, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన బీసీలకు కేంద్రం అమలు చేస్తున్న ఓబిసి(ఇతర వెనుకబడిన కులాలు) రిజర్వేషన్లు 27 శాతం పొందేందుకు సర్టిఫికెట్లు కొరకు ఆ వర్గాలు ఎన్నో వ్యయప్రయాసలు పడవలసి వస్తోంది. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఓబీసీ సర్టిఫికెట్ పొందాలంటే దరఖాస్తుదారు కుటుంబ సభ్యుల కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు ఓటర్ ఐడిలలో ఏదో ఒకటి, ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ లేదా టిసి, తల్లి తండ్రి ఆస్తి, ఉపాధి వివరాలు లేదా ఉద్యోగస్తులైతే ఇన్కమ్ టాక్స్ వివరాలు సమర్పిస్తేచాలు. నోటరీ సమర్పించాలని ఎక్కడా లేకున్నా రెవిన్యూ అధికారులు, సిబ్బంది మాత్రం తప్పనిసరిగా నోటరీ పెట్టాలని లేకుంటే ఓబీసీ సర్టిఫికెట్లు తిరస్కరిస్తున్నారు. వాస్తవంగా విద్యార్థులు, నిరుద్యోగులు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలోనే నోటరీ తప్పనిసరి కాకుండా దరఖాస్తుదారు సొంత వాంగ్మూలంపై సర్టిఫికెట్లను జారీ చేయడానికి అనుమతించారు. వీటిని పట్టించుకోని మండల స్థాయి రెవెన్యూ అధికారులు నోటరీ తప్పనిసరి చేస్తున్నారు. కారణంగా బయట నోటరీకి రూ. 200 నుంచి రూ.300 వరకు వెచ్చించి నష్టపోవాల్సి వస్తోంది. గ్రామాల్లో నోటరీకి అవసరమైన రు.10, రు.20 రూపాయల స్టాంపులు దొరకవు. ఈ స్టాంపులు దూరంలోని ముమ్మిడివరం, అమలాపురం, ఇతర పట్టణాల నుంచి వ్యయ ప్రయాసలకు ఓర్చి తెచ్చుకోవాల్సి వస్తోంది. దీంతో ఓబీసీ సర్టిఫికెట్లు ఆలస్యమై నష్టపోతున్నామని ఆ వర్గాలు వాపోతున్నారు. కాట్రేనికోన మండలంలో వీఆర్వోలు, రెవెన్యూ అధికారులు ఓబీసీ సర్టిఫికెట్‌కు విధిగా నోటరీ పెట్టాలంటున్నారు. జిల్లాలోని మండలాల్లోనూ ఇదే తంతు జరుగుతోంది. ఇటీవల జిల్లాలు విభజన కారణంగా శెట్టిబలిజ కులస్తులకు ఓబిసి సర్టిఫికెట్ల పొందాలంటే నానా ఇక్కట్లు పడుతున్నారు. ఓబీసీ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయాలంటే కొత్త జిల్లాల్లో శెట్టి బలిజ కులస్తులకు కొత్త సమస్య వచ్చి పడింది. మీ సేవ కేంద్రాలు, మీ సేవ ఆన్లైన్ పోర్టల్, ఏపీ సిటిజెన్ సర్వీసెస్ ఆన్లైన్ పోర్టల్‌లోనూ ఓబీసీ సర్టిఫికెట్ అప్లికేషన్లో శెట్టిబలిజ కులం ఆప్షన్ తొలగిపోయింది. ఏపీలో ఓబీసీ జాబితా నందు 165కు పైగా బీసీ కులాలు ఉండగా ఓబీసీ సర్టిఫికెట్ కొరకు వారు ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చు. కేవలం ఒక్క శెట్టిబలిజ కులస్తులు మాత్రమే ఓబీసీ సర్టిఫికెట్ కొరకు గ్రామ వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇన్నేళ్లు బయట మీసేవ, ఇతర ఆన్లైన్ పోర్టల్‌లో ఉన్న సౌకర్యాన్ని తొలగించడం పట్ల శెట్టిబలిజ కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ, ఏలూరు, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, అన్నమయ్య, తదితర జిల్లాలో ఓబీసీకి దరఖాస్తు చేయాలంటే శెట్టి బలిజ కులస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ జిల్లాలలో మీసేవ, ఏపీ సిటిజన్ ఆన్లైన్ పోర్టల్లలో శెట్టి బలిజ కులస్తులు ఓబీసీ సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసే వీలు లేదు. పాత జిల్లాలైన తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ విశాఖ జిల్లాలో మాత్రం అందరికీ ఓబీసీ సౌకర్యం కొనసాగుతోంది. మీ సేవ కేంద్రాలను నిర్వీర్యం చేయడానికే రాష్ట్ర ప్రభుత్వం ఈ సాంకేతిక లోపాన్ని సరి చేయక జాప్యం చేస్తోందని శెట్టిబలిజ కులస్తులు ఆరోపిస్తున్నారు. ఓబీసీ సాంకేతిక సమస్య మండల, జిల్లా రెవెన్యూ అధికారులు దృష్టికి వెళ్లినా ఎవరు పట్టించుకోవడంలేదని, కొత్త జిల్లాల దరఖాస్తుదారులు వాపోతున్నారు. బీసీకు చెందిన ప్రజా ప్రతినిధులు దృష్టి సారించడం లేదని వారంటున్నారు. రాష్ట్రస్థాయిలో రెవెన్యూ శాఖ ఈ సమస్యను పరిష్కరించాల్సి ఉందని మీ సేవ, ఇఎస్ డి అధికారులు చెబుతున్నారు. ఇకనైనా రాష్ట్ర స్థాయి అధికారులు వెంటనే ఓబిసి సర్టిఫికెట్లు జారీలో సాంకేతిక లోపాన్ని సరిచేసి అసౌకర్యం తొలగించాలని శెట్టి బలిజలు కోరుతున్నారు.

సైక్లింగ్‌తో ఆరోగ్యం

ర్యాలీ ప్రారంభించిన జేసీ ఇలక్కియ

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సైకిల్ ర్యాలీ ఫర్ హెల్త్‌ను జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి జెడ్‌పీ సెంటర్ వరకు సాగింది. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని సొంతం చేసుకునేందుకు సైక్లింగ్ దోహదపడుతుందని.. సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకోవాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూచించారు. సైక్లింగ్ ట్రాక్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల దశలోనే పిల్లలకు సైక్లింగ్‌ను అలవాటు చేయడం వల్ల వారి భవిష్యత్ ఆరోగ్యానికి మంచి పునాది పడుతుందని డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.శాంతిప్రభ పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ ఆర్.రమేష్, డెమో సీహెచ్ఎస్‌వీడీవీ ప్రసాద రాజు తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో దూకబోయిన యువకుడిని కాపాడిన ఎంపీ భరత్

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : ఆ యువకుడి హృదయానికి ఏం గాయమైందో, ఏం కష్టం వచ్చిందో తెలియదు కానీ తనువు చాలించాలనే కఠోర నిర్ణయానికి వచ్చాడు. అనుకున్నదే తడువుగా తన స్వగ్రామం ఉనకరమిల్లి (నిడదవోలు మండలం) నుండి బైక్ పై రాజమండ్రి- కొవ్వూరు రోడ్డు కం రైలు వంతెనపైకి చేరాడు. బైక్ ఒక పక్కన పెట్టి, ఒక్కసారిగా బ్రిడ్జి పై నుండి గోదావరిలో దూకేందుకు సిద్ధమయ్యాడు. సరిగ్గా అదే సమయంలో గోపాలపురంలోని ఒక శుభ కార్యక్రమాలు బయల్దేరిన రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కంట ఈ దృశ్యం పడింది. అంతే ఆయన వాహనాన్ని ఆపేశారు. కారులో నుండి ఒక్క ఉదుటున దూకి, ఆ వెనువెంటనే ఆ యువకుని కాలర్ పట్టుకుని వెనక్కి లాగారు. ఆ తరువాత యువకుని జబ్బ పట్టుకుని గట్టు (ఫుట్ పాత్)పై నుండి రోడ్డు మీదకు బలంగా లాగారు. అంతే ఎంపీ అనుచరులు ఆ యువకుడిని పట్టుకున్నారు. ఈ హఠాత్పరిణామానికి ఆ యువకుడు హతాశుడయ్యాడు. కొద్ది సేపటి వరకూ షాక్ నుండి తేరుకోలేకపోయాడు. నీకేమి వచ్చింది కష్టమని ఎంపీ భరత్ చాలా అనునయంగా ఆ యువకుడిని అడిగారు. పొంతన లేని సమాధానాలు చెబుతుండటంతో వెంటనే రాజమండ్రి టూ టౌన్ సీఐ టీ గణేష్ కు ఫోన్ చేసి కౌన్సెలింగ్ ఇవ్వమ్మని ఎంపీ భరత్ తెలిపారు. ఆటోలో కొంతమంది సహాయంతో నగరంలోని రెండవ పట్టణ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఆ యువకుని పేరు అయ్యప్ప అని, తండ్రి పేరు సీతాపతిరావు అని పోలీసులకు చెప్పాడు. తన తల్లిదండ్రులకు ఆరవ సంతానంగా తాను జన్మించానని, తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రిక్ అండ్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసి, జడ్చర్ల అరబిందో ఫార్మసీ లో మూడు సంవత్సరాలు జాబ్ చేసినట్టు పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పాడు. కాగా యువకుడిని కాపాడిన ఎంపీ భరత్ ను పలువురు అభినందించారు.

17వ వార్డులో ఇదేం కర్మ

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు టౌన్ 17 వ వార్డులో ఇదేం కర్మ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ , కొవ్వూరు టౌన్ అధ్యక్షులు దాయన రామకృష్ణ, టిడిపి నాయకులు సూరపనేని చిన్ని రాజన్న శీను, నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : కాకినాడ

I.P. No. 2 of 2023

Between:
గింజాల వీరవెంకట సత్యనారాయణ ...పిటీషనర్
మరియు
ముచుపల్లి గంటయ్య మరియు 50 ఇతరులు ...రెస్పాండెంట్లు

To, రెస్పాండెంట్లు :

1) ముచుపల్లి గంటయ్య, తండ్రి: తాతబ్బాయి, అనంతలక్ష్మి కిరాణా షాప్, గాంధీబొమ్మ దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
2) బొద్దు గంగబాబు, తండ్రి: చల్లయ్య, వెలమల వీధి, వెలమల కమ్యూనిటీ హాల్ దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
3) ఉప్పుల శింగ్రావు, తండ్రి: పోలిపిల్లి, శివాలయం వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
4) గండికోట రామకృష్ణ, తండ్రి: చిన్న బోదయ్య, పంచాయితీ ఆఫీసు వెనుక, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
5) కుందుల అజన్నారాయణ, తండ్రి: సత్తిబాబు, గాంధీబొమ్మ వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
6) కొరిమి నారాయణమూర్తి, తండ్రి: తాతయ్య, కృష్ణుడి గుడి వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
7) గజ్జి పాప, భర్త: రాంబాబు, కృష్ణుడి గుడి వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
8) బొద్దు రమణమ్మ, భర్త: వెంకన్న, తోటలో, డాక్టర్ గారి ఇంటి దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
9) బొద్దు దేవి, తండ్రి: వెంకన్న, తోటలో, డాక్టర్ గారి ఇంటి దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
10) సంధక రమణ, తండ్రి: వెంకటస్వామి, గంగాదేవి గుడి దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
11) గజ్జి మాణిక్యం, తండ్రి: నూకరాజు, కృష్ణుడి గుడి దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
12) దుంగల చంద్ర, భర్త: వెంకటరమణ, కృష్ణుడి గుడి దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
13) శేటపూడి ఏసుబాబు, తండ్రి: రాఘవ, సెలూన్ షాప్, అంగన్‌వాడి సెంటర్, కృష్ణుడి గుడి దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
14) ఈగల కాంతం, భర్త: నాగేశ్వరరావు, శివాలయం వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
15) కర్రా రాఘవ, భర్త: పుల్లయ్య, కృష్ణుడి గుడి వీధి, Z. రాగంపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
16) మరుకుర్తి బాబూరావు, తండ్రి: బుల్లి వెంకన్న, కృష్ణుడి గుడి వీధి, Z. రాగంపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
17) దారబళ్ళ నారాయుడు, తండ్రి: వెంకటరమణ, కృష్ణుడి గుడి వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
18) కూరాడ సింహాచలం, భర్త: బుల్లి అప్పారావు, అంబేద్కర్ వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
19) దారబళ్ళ మంగ, భర్త: చిన్న అప్పారావు, కృష్ణుడి గుడి వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
20) యెలుగు భవాని, భర్త: చిట్టిబాబు, కృష్ణుడి గుడి వీధి, మూలపేట, U. కొత్తపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
21) ఐంధం లవకుశ, తండ్రి: తెలియదు, కృష్ణుడి గుడి వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
22) ములంపాక నూకరత్నం, భర్త: రాజు, రామాలయం వీధి, రోడ్ నెం. 2, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
23) కట్టు సత్తిబాబు, తండ్రి: కుశీలవర్మ, మాలల రామాలయం వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
24) లంక వీరవేణి, భర్త: బుజ్జి, మాలల రామాలయం వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
25) పినిబోలు పెద్ద జియ్యాలు, భర్త: అప్పన్న, గాంధీబొమ్మ దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
26) బత బుజ్జమ్మ, భర్త: శ్రీను, కృష్ణుడి గుడి వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
27) జనపరెడ్డి మహాలక్ష్మి, భర్త: సముద్రం, కృష్ణుడి గుడి వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
28) పరిమి బాబూరావు, భర్త: సత్యం, గాంధీబొమ్మ దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
29) ముచ్చు స్వామి, తండ్రి: పైడి, వివేకానంద విగ్రహం దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
30) అల్లు వీరబాబు, తండ్రి: తాతబ్బాయి, వివేకానంద విగ్రహం దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
31) కొరిమి కాంతం, భర్త: వీర్రాజు, కృష్ణుడి గుడి వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
32) దారబళ్ళ సూరిబాబు, తండ్రి: త్రిమూర్తులు, వివేకానంద విగ్రహం దగ్గర, గంగాదేవి గుడి వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
33) కానాటి రమేష్, తండ్రి: అప్పారావు, మాలల రామాలయం వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
34) పొన్నాడ వీరలక్ష్మి, తండ్రి: హనుమంతరావు, సచివాలయం ఆఫీసు వెనుక వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
35) అడపా నరేంద్రరావు, తండ్రి: అర్జునరావు, రైస్ మిల్లు రోడ్డు, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
36) బుజబోయిన వెంకట రమణ, తండ్రి: సూర్యనారాయణ, సచివాలయం ఆఫీసు వెనుక వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
37) కుందూరి శివ, భర్త: నాగేశ్వరరావు, రైస్ మిల్లు రోడ్డు, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
38) దారబళ్ళ అప్పారావు, తండ్రి: వెంకట రమణ, వివేకానంద విగ్రహం దగ్గర, గంగాదేవి గుడి దగ్గర, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
39) దేవాడి అన్నవరం, తండ్రి: నాగన్న, గంగాదేవి గుడి వీధి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
40) గద్దె గాంధీ, తండ్రి: ఉప్పెన, గాంధీబొమ్మ రోడ్డు, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
41) ములంపాక కృష్ణ, భర్త: బాబూరావు, గాంధీబొమ్మ రోడ్డు, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
42) అంబటి రాంబాబు, తండ్రి: బాబూరావు, రామాలయం వీధి, గుడివాడ, పెద్దాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా.
43) మంగళవారం బుజ్జి, తండ్రి: తెలియదు, గుడివాడ, పెద్దాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా.
44) శీరం ఏసుబాబు, తండ్రి: శీరం సత్యనారాయణ, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
45) రామశెట్టి నాగేశ్వరరావు, తండ్రి: భద్రరావు, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
46) నాగళ్ళ ఈశ్వరి, భర్త: కృష్ణ, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
47) పాలంకి నాగ వెంకట ధనలక్ష్మి, భర్త: నరసింహస్వామి, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
48) సీలపు గోవిందరెడ్డి, తండ్రి: పెంటయ్య, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
49) సిరివరపు గౌరి, భర్త: ప్రసాద్, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
50) కుందూరి జయలక్ష్మి, భర్త: సత్తిబాబు, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
51) కోలా సత్యనారాయణ, తండ్రి: సూరన్న, సీలాద్రిరావుపేట, గండేపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబర్ Insolvency Petitionలో పిటీషనర్ ప్రతివాదులు / రెస్పాండెంట్లుపై Insolvency Petition దాఖలు చేసియున్నారు. రెస్పాండెంట్లును Insolvencyగా డిక్లేర్ చేయ్యమని **ది. 17-02-2023న ఉదయం గం. 10-30 ని॥లకు** సదరు IP విషయంపై ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నను శ్రీ కోర్టువారు ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి తెలియపరచవలెను. లేని యెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు పైన తెలిపిన కేసును విచారణ చేయుదురని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఆర్డరు ప్రకారం)

యనమల రామం, M.A., B.L., న్యాయవాది
డో.నెం. 4-35, సుందర్ నగర్, సర్పవరం జంక్షన్, కాకినాడ. సెల్: 98484 42583, 0884-2342715

కాకినాడ
ది.13-02-2023

వివేకానంద రెడ్డి హత్య కేసును ఛేదించడంలో జగన్ ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-ఏలూరు: ముఖ్యమంత్రి జగన్ తన సొంత బాబాయి వివేకానంద రెడ్డి హత్య కేసును ఛేదించడంలో విఫలమయ్యారని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బడేటి చంటి ఆరోపించారు. స్థానిక పవర్ పేట లోని పార్టీ కార్యాలయంలో గన్ని, బడేటి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెల్లెలు డాక్టర్ సునీతారెడ్డి తన తండ్రి, మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు అధికారులు ఛేదిస్తారనే నమ్మకం తమకు లేదని అందుకే తన తండ్రి హత్య కేసును పక్కరాష్ట్రానికి బదిలీ చేయాలని కోరి, సుప్రీం కోర్టు ద్వారా కేసును పక్క రాష్ట్రానికి బదిలీ చేసుకున్నారని గుర్తు చేశారు. జగనాసుర రక్త చరిత్రకు చరమగీతం పాడి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గన్ని ఆంజనేయులు, బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో పాలి ప్రసాద్, ఉప్పాల జగదీష్ బాబు, చోడే వెంకటరత్నం, దాసరి ఆంజనేయులు,కొల్లేపల్లి రాజు గంగరాజు,శివ ప్రసాద్, బెజ్జం అచ్చయమ్మ, తప్ప అరుణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలి

విశాలాంధ్ర - గణపవరం: కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. మంగళవారం కళాశాల నుండి అధ్యాపక బృందం విద్యార్థులు కలసి ర్యాలీగా గణపవరం శ్రీ చింతలపాటి బాపిరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరటం వలన అనేక లాభాలు ఉన్నాయని కళాశాలలో ఉన్న సౌకర్యాలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ శాకాధిపతి డాక్టర్ కె స్వరూప రాణి, వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, అధ్యాపకులు ఎన్ వివిఎన్ శ్రీనివాసరావు, జి వెంకట్రావు, డివివి చిన సత్యనారాయణ, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

విశాలాంధ్ర -భీమవరం టౌన్: చంద్రబాబును, పవన్ కళ్యాణ్ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఏఎంసి ఆవరణలో మంగళవారం భీమవరం మండల కన్వీనర్లు, గృహ సారధుల సమావేశం స్థానిక శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కారుమూరి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో తెలియజేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. భీమవరం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పడుతున్న కష్టం ఒక మంత్రిగా తనకు తెలుసునన్నారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ కన్వీనర్లు, గృహసారథులు, సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు ఐకమత్యంగా పనిచేసే ప్రజలకు సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, మండల కన్వీనర్ కోమటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా బజార్ నిర్వహణ వాయిదా

విశాలాంధ్ర - ఏలూరు : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈనెల 22 నుంచి 28 వరకు ఏలూరు ఇండోర్ స్టేడియంలో నిర్వహించదలచిన డ్వాక్రా బజార్ ను వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్ తెలియజేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన దృష్ట్యా డ్వాక్రా బజారు ఏర్పాటును వాయిదా వేయడం జరిగిందని, తదుపరి నిర్వహణ తేదీని త్వరలో తెలియపరచడం జరుగుతుందన్నారు.

ప్రతి మనిషికి వ్యాయామం అవసరం

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి మనిషికి వ్యాయామం అవసరమని శరీర కష్టం వలన మధుమేహం, బిపి, గుండె జబ్బులకు చాలా అవసరమని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి హెచ్ ఆర్ ఎస్ సంతోష్ నాయుడు, డాక్టర్ పి. కిరణ్మయి అన్నారు. మంగళవారం ఆరోగ్య కేంద్రము నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ఆదేశాలు మేరకు ఆరోగ్యమేళ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారుల ఆధ్వర్యంలో సైకిల్ ఫర్ హెల్త్ అనే కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు సైకిల్ తొక్కడం వలన కండరాలను బలపరచుట శరీర బరువు తగ్గుట గుండె ఆరోగ్యానికి మంచిదని అధిక రక్తపోటు తగ్గించిందని ఒత్తిడి మానసిక వేదనలను తగ్గిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ జె. విల్సన్ బాబు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, సూపర్వైజర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నరహంతక పాలనకు చరమగీతం



విశాలాంధ్ర-నూజివీడు : రాష్ట్రంలో కొనసాగుతున్న నరహంతక పాలనకు చరమగీతం పాడాలని నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ అధికారం కోసం ఏమైనా చేయగల ఘనుడు జగన్‌రెడ్డి అన్నారు. తండ్రి మృతిని అడ్డం పెట్టుకుని ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాలు సేకరించిన,బాబాయ్ మృతిని గుండెపోటుగా మలిచిన ఘనత జగన్‌రెడ్డిదన్నారు. తాడేపల్లి ప్యాలెస్ అండ లేకుండా నేరాలూ ఘోరాలు చేయడం సాధ్యమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి,మండల తెలుగుదేశం అధ్యక్షుడు ముసునూరు రాజా,ప్రధాన కార్యదర్శి ముదగన గిరిబాబు,కౌన్సిలర్ టి.సాధన తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర-నూజివీడు : మండలంలోని మర్రిబంధం గ్రామంలో మంగళవారం ఉచిత దంత వైద్య మెడికల్ క్యాంపును నిర్వహించారు.చిన్నఅవుటుపల్లి సిద్దార్థ వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిభిరంలో దంత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులను పరీక్షించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు.

సారధులు కీలకంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - లింగపాలెం : గ్రామాలలో మండల స్థాయిలో నియమించిన వైసీపీ సారధులు పార్టీని బలోపేతం చేయడంలో కీలకంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. లింగపాలెం మండలంలోని సారధులకు ధర్మాజీగూడెంలో జరిగిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. పార్టీ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాన్ని ఇంటింటికి వెళ్ళి వివరించాలని, వారికి లబ్ధి కలిగేలా చూడాలని తెలిపారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సారధులను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. పార్టీ విజయానికి సారధులు చేసే పనులే ప్రాధాన్యతగా తీసుకోవడం జరుగుతుందని, దీనిని కచ్చితంగా అమలు చేయాలని వీరికి సూచించారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు అవగాహన

విశాలాంధ్ర - భీమవరం : రసాయనిక పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలనే విషయమై మంగళవారం భీమవరం ఇండస్ట్రియల్ పార్క్ లో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా పరిశ్రమల అధికారి ఉయ్యాల ఆదిశేషు తెలిపారు. భీమవరం ఇండస్ట్రియల్ పార్క్ లోనీ సంతోషిమాత ఫీడ్ ఫ్యాక్టరీ, స్వామి ఫీడ్స్, సీసలిలోనీ జయలక్ష్మి సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, కుమార్ ఆగ్రో ఆయిల్స్ పరిశ్రమలను ఎన్డీఆర్ బృందం సందర్శించి రసాయనిక పరిశ్రమలలో ప్రమాదాలను ఎలా నివారించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదం సంభవించిన అనంతరం చేపట్టవలసిన చర్యలపై పూర్తి అవగాహన కార్యక్రమాన్ని ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం చేపట్టింది. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో విధిగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రమాద సమయంలో లోపల ఉన్న సిబ్బందిని ఎలా తరలించాలి, తదితర విషయాలతో ప్రతి పరిశ్రమలో ఒక ముందస్తు ప్రణాళిక ను సిద్ధంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమ శాఖ అధికారి ఉయ్యాల ఆదిశేషు మాట్లాడుతూ జిల్లాలో మూడు అతి ప్రమాదకరమైన పరిశ్రమలు ఉన్నాయని వాటిలో తణుకులోని ఆంధ్ర షుగర్స్, జయలక్ష్మి ఫెర్టిలైజర్స్, వెంద్ర లోని డెల్టా పేపర్ మిల్స్ (ప్రస్తుతం వినియోగంలో లేదు) ఉన్నాయన్నారు. ప్రమాద స్థాయిలో ఉన్న 25 ఫ్రాన్ ప్రాసెసింగ్ ప్లాంట్స్ ఉన్నాయని వాటిలో అమోనియం గ్యాస్ వినియోగించడం జరుగుతుందన్నారు.ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ఇన్స్పెక్టర్ వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి జెడ్.ఎం కృష్ణ ప్రసాద్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామ కృష్ణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, ఎన్డీఆర్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

జగనాసుర రక్త చరిత్ర పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం: వివేకానందరెడ్డి హత్యపై రచించిన జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని పశ్చిమగోదావరి జిల్లా తెలుగు దేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి భీమవరంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య జరిగి 4 సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు దోషులను అరెస్టు చేయలేదని, జగన్ చెల్లి సునీత పిర్యాదు పై కేసును తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయించడం జగన్ పాత్రపై అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. హత్య చేసిన సూత్రధారులను పాత్రదారులను సిబిఐ వెల్లడిచేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. వివేక హత్యానంతరం జరిగిన సంఘటనలను వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకే జగనాసుర రక్తచరిత్ర పుస్తకం ద్వారా రాష్ట్రంలో ప్రజలకు వివరించనున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు మెరగాని నారాయణమ్మ, రేవు వెంకన్న, కౌరు పృథ్వీశంకర్, ఎండి షబీనా, గంట త్రిమూర్తులు, మద్దుల రాము, మాత సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి దామోదరం సంజీవయ్య

విశాలాంధ్ర -భీమవరం: పేదల పెన్నిధి దామోదరం సంజీవయ్య బాటలో పయనించి సమాజానికి సేవలందించాలని దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంట సుందర్ కుమార్ అన్నారు. దామోదరం సంజీవయ్య జయంతిని మంగళవారం భీమవరంలోని రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవిలో ఉన్నా అతి సామాన్యంగా జీవించారని ఎటువంటి ఆస్తులు లేకుండా ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. లక్షలాది ఎకరాలు పేదలకు పంచి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన గుర్తుచేశారు. బడుగులకు రిజర్వేషన్లు అమలు జరిపిన ఖ్యాతి అయనకే దక్కుతుందని నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి న్యూటన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ్ కుమార్, ఎం.సైమన్, కొర్రపాటి అనిత, కాటూరి శాంతకుమారి, పట్టెం శుభాకర్, గెడ్డం జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు/శంఖవరం : కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడిలో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కొండ వారి పేటకు చెందిన వల్లూరి బూదియ్య ఇల్లు దగ్ధమై ఇంటిలో గల సామాగ్రి, దుస్తులు పూర్తిగా కాలి పోయాయి. విషయం తెలుసుకున్న శంఖవరం మండలం గ్రామపంచాయతీ పాలకవర్గం అధ్యక్షుడు గౌతువాసు బాధిత కుటుంబానికి బియ్యం, 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి భరోసా కల్పించానని, ప్రభుత్వ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి సాయం అందేలా చూస్తామని వాసు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - చింతలపూడి : చింతలపూడి 3 సచివాలయం పరిధి లోని యన్‌వియన్ కాలనీలో మంగళ వారం వైయస్ ఆర్ హెల్త్ క్లినిక్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నిర్వహణలో భాగంగా సైకిల్ ప్రదర్శన నిర్వహించారు. సైకిల్ త్రొక్కటం, నడక వలన గుండె సంబంధిత వ్యాధులు, అధికబరువు నుండి ఉపశమనం పొందేందుకు అవకాశం ఉంది. శారీరక వ్యాయామం వలన ఆరోగ్య వంతమైన జీవనం పొందగలమని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో రోగులకు మధుమేహం, జ్వరం, రక్తపోటు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో యర్రగుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చింతలపూడి 3-4,హెల్త్ అసిస్టెంట్ సయ్యద్ జఫ్రుల్లా, చింతలపూడి 3 యంయల్ హెచ్‌పి కె. దిలీప్, హెల్త్ సెక్రటరీ విజయనిర్మల, ఆశావర్కర్లు శ్యామల, పుణ్యవతి, నాగమణి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- కాళ్ళ: తణుకు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.వి.రమేష్ ఆధ్వ ర్యంలో ఎరువులు, పురుగు మందుల షాపు లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కాళ్ళ, కాళ్ళకూరు ,ఏలూరుపాడు, జువ్వలపాలెం, బొండాడ గ్రామాలలో అన్ని ఎరువులు, పురుగు మందుల షాపులను తనిఖీ చేసి ఆ షాపుల్లో బిల్ బుక్స్, రిజి స్టర్స్, ఈపాస్ మిషన్లను, స్టాకును నిశితంగా పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జయవాసుకి పాల్గొన్నారు.

సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

విశాలాంధ్ర - కరప : రబీ సాగుకు నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీరు అందించేందుకు ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. ప్రభుత్వం గోదావరి తూర్పు డివిజన్‌కు 338.23 లక్షల రూపాయలను మంజూరు చేసినట్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ నిధులతో కోంగోడు, పెద్దాపురపాడు, యండమూరి, కరప, గ్రామాలకు సాగునీరు అందించేందుకు ప్రధాన కాలువలలో 40 రకాల పనులు చేయించేందుకు ఈ నిధులను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రధాన కాలువలకు క్రాస్ బండ్లు నిర్మించి రబీ పంటకు నీటి కొరత లేకుండా చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి

విశాలాంధ్ర - కాకినాడ : దామోదర సంజీవయ్య 102వ జయంతి మంగళవారం ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి, ఏఐసీసీ అధ్యక్షులు దామోదర సంజీవయ్య జయంతి వేడుకను కాకినాడ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, 'కళావెంకట్రావు' భవనంలో ఘనంగా నిర్వహించారు. ఐఎన్‌టియుసి కాకినాడ సిటీ & రూరల్ అధ్యక్షుడు తాళ్లూరి రాజు, నగర అధ్యక్షుడు దాట్ల గాంధీ రాజు, సంజీవయ్య చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులర్పించి మాట్లాడారు. కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ..ఆంధ్ర ప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సంజీవయ్యకే దక్కుతుందన్నారు. సంజీవయ్య తల్లి ప్రేరణతో, వృద్ధాప్య పింఛను అందించిన ఘనత వారిదేనన్నారు. కాపు సామాజిక వర్గానికి గత ప్రభుత్వాలు తీసివేసిన రిజర్వేషన్ పునఃప్రారంభం గావించారని, అది వారి హయాంలో మాత్రమే అమలు జరిగిందని, తదుపరి రిజర్వేషను తీసివేశారని డిడిసి ఉపాధ్యక్షుడు బాజీబోయిన వెంకటేష్ నాయుడు తెలియజేసారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా దళిత ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఐఎన్‌టియుసి అధ్యక్షుడు (సిటీ & రూరల్) అన్నారు. ఈ కార్యక్రమంలో నవుడు గోవిందరావు, మోహిద్దీన్, వనుము వెంకటరమణ, రాంబాబు, శంకర్, శివ, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట వీఆర్‌ఏల ధర్నా

విశాలాంధ్ర - అమలాపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర పిలుపుమేరకు వీఆర్ఎల సమస్యల పై మంగళ వారం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తమను ప్రత్యేకంగా ఆదుకుంటామని అప్పటి ప్రతిపక్ష నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని ఇప్పుడు మొహం చాటేసి, మాపై పనివత్తిడి పెంచారని విఆర్‌ఏలు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం వారు తీసుకువచ్చిన ఫేస్ యాప్ నిబంధన మినహాయించాలని కనీస వేతనం 26,000 చేయాలని అర్హత కలిగిన వీఆర్ఎలకు వీఆర్వోలుగా, అటెండర్స్‌గా, వాచ్మెన్‌గా, డ్రైవర్స్‌గా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వారు రికవరీ చేసిన డిఏను తిరిగి కొనసాగించాలని, కట్టిన డిఎ డబ్బులను తిరిగి ఇవ్వాలని నామినేలుగా పనిచేస్తున్న వీఆర్ఎలను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు నాయకులు కృష్ణవేణి, దుర్గా ప్రసాద్, బలరాంలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయాలనే నూతన పద్ధతి పెట్టిందనీ, దీని వలన విఆర్‌ఏలు చాలా ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. విఆర్‌ఏలలో ఎక్కువ మంది వయస్సు రీత్యా గ్రామ సచివాలయాలకు, తహశీల్దార్ వారి కార్యాలయాలకు వచ్చి ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేసే పరిస్థితి లేదని, గ్రామ సచివాలయాలకు, తహశీల్దార్ వారి కార్యాలయాలకు దూరంగా ఆవాస గ్రామాలలో దూరంగా వుంటున్నారని, విఆర్‌ఏలలో ఎక్కువ మందికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకునేందుకు విద్యార్హత వుండదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డి వీరభద్రరావు, పి.సత్యనారాయణ, జిల్లా వ్యాప్తంగా విఆర్‌ఏలు అధిక సంఖ్యలో ఈ నిరశన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొవ్వూరులో జగన్నాసుర రక్త చరిత్ర పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు పట్టణ తెలుగుదేశం కార్యాల యంలో మంగళవారం జగన్నాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమని రామకృష్ణల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బరాయచౌదరి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రాక్షస పాలనగా తయారయ్యిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, పట్టణ తెదేపా అధ్యక్షులు దాయన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కన్వీనర్‌గా సతీష్

విశాలాంధ్ర - దేవరపల్లి: దేవరపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామా నికి చెందిన కూచిపూడి వీర వెంకట సత్యనారా యణ సతీష్ నియమితు లయ్యారు. ఈ మేరకు దేవరపల్లి లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియమక పత్రాన్ని ఎమ్మెల్యే తలారి వెంకటరావు అందజేశారు. గోపాలపురం నియోజకవర్గ మహిళా కన్వీనర్ గా దేవరపల్లి మండలం కురుకూరు గ్రామానికి చెందిన గారపాటి రామప్రభ నియమతులయ్యారు. దేవరపల్లి మండల బిసి మహిళా విభాగం అధ్యక్షురాలుగా దేవరపల్లి మండలం కృష్ణం పాలెం గ్రామానికి చెందిన కదలి హైమావతి వైఎస్ఆర్సిపి యూత్ అని శెట్టి సూర్యచంద్రన్ యాదవోలు వైఎస్ఆర్సిపి దేవరపల్లి ఎస్సి విభాగం గుదే రాజు, ఎర్న గూడెం వైఎస్ఆర్‌సీపీ దేవరపల్లి బీసీ ఏ భాగం నారాయణ సుబ్రహ్మణ్యం, దుద్దుకూరు వైఎస్ఆర్‌సీపీ దేవరపల్లి వాణిజ్య విభాగం వెలగ శ్రీను, దేవరపల్లి వైఎస్ఆర్సిపి రైతు విభాగం పల్లి వెంకట రత్నారెడ్డి, జంపూడ వైఎస్ఆర్సిపి దేవరపల్లి ప్రసాద్ కమిటీ కొమారప శేఖర్ యాదవోలు వైఎస్ఆర్సిపి దేవరపల్లి సేవాదళ్ విభాగం మాధవరపు వెంకటేశ్వరరావు దేవరపల్లి వైఎస్ఆర్సిపి పంచాయతీ విభాగం బొంత భరత్ బాబు ఎర్నగూడెం వైఎస్ఆర్సిపి దేవరపల్లి మైనార్టీ విభాగం షేక్ ముస్తఫా యాదవోలు నియమితులయ్యారు.

ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి దత్తత గ్రామమైన శాటిలైట్ సిటీ బ్లాక్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణం నిమిత్తం లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. మొదటి నుండి ఆ గుడి నిర్మాణం గోరంట్ల బుచ్చయ్య చౌదరి సహాయ సహకారాలతో సాగుతోంది. ఈ సందర్భంగా గోరంట్ల త్వరలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శాటిలైట్ సిటీ గ్రామ కమిటీ అధ్యక్షులు దార అన్నవరం, ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్సార్ శీను,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కసినాడ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : జిల్లాలోని రాజమహేంద్రవరం డివిజన్‌లో 4 మండలాల్లో రూ.78.75 లక్షలతో, కొవ్వూరు డివిజన్ పరిధిలో 3 మండలాల్లో రూ.51.40 లక్షలతో తూర్పు, పశ్చిమ వాటర్ గ్రిడ్ ద్వారా త్రాగునీరు అందచేసే ప్రాజెక్ట్ కు పరిపాలన పరమైన అనుమతులు వచ్చినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రామీణ నీటి సరఫరా సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ డి. బాలశంకర్ రావు తదితరులతో ప్రాజెక్ట్ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జిల్లా పరిధిలోని ఏడు మండలాలలో ఉన్న 101 గ్రామ పంచాయతీలకు చెందిన 178 నివాస ప్రాంతాల (హాబిటేషన్స్) కు రక్షిత తాగునీరు అందచేసే తూర్పు, పశ్చిమ వాటర్ గ్రిడ్ పనులకు చెందిన పరిపాలన ఆమోదం పొందినట్టు తెలిపారు. రాబోయే 30 సంవత్సరాల అవసరాలకు అనుగుణంగా త్రాగు నీరు అందించే సామర్థ్యం కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని రాజమండ్రి రూరల్ 10 గ్రామాలు (40 నివాస ప్రాంతాలు) కడియంలో 11 గ్రామాలు (32 నివాస ప్రాంతాలు), అనపర్తి 11 గ్రామాలు (19 నివాస ప్రాంతాలు), బిక్కవోలు గ్రామాలు (28 నివాస ప్రాంతాలు)ల ద్వారా 4,62,203 మందికి రూ.78.75 లక్షలతో రక్షిత త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. కొవ్వూరు డివిజన్ పరిధిలోని నిడదవోలు నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతం నిడదవోలు మండలంలో 23 గ్రామాలు (25 నివాస ప్రాంతాలు), పెరవలిలో 18 గ్రామాలు (28 నివాస ప్రాంతాలు), ఉండ్రాజవరంలో 15 గ్రామాలు (16 నివాస ప్రాంతాలు)లో ఉన్న 2,27,403 మందికి రూ.51.40 లక్షలతో రక్షిత త్రాగునీరు అందించనున్నట్టు తెలిపారు.

అమరులైన భారత సైనికులకు ఘన నివాళులు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు బిజెపి పట్టణ కార్యాలయంలో మంగళవారం దేశ సరిహద్దు గాల్వాను లోయలో చైనా దాడిలో అమరులైన భారత సైనికులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజు కాదని, 2019 సంవత్సరంలో ఫిబ్రవరి 14న జరిగిన దేశ సరిహద్దు గాల్వాన్ లోయలో చైనా దాడిలో అమరులైన భారత సైనికులకు ఘన నివాళులు, భారతదేశం కోసం అమరులైన వీర జవాన్లనుకు శతకోటి వందనాలు తెలుపుతూ, దేశం కోసం ప్రాణలను అర్పించిన వీర సైనికులకు, నివాళులు అర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు, ప్రధాన కార్యదర్శి, ఉలవశెట్టి శ్రీను, కిసాన్ మోర్చా వియ్యపు రాములు, కొత్తెం నాగేశ్వరరావు, మాదేపల్లి ఈశ్వరరావు, తొగర వెంకటరావు, రాచంశెట్టి సత్తిబాబు, తంగెళ్ళ బాబురావు, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

రజకుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

విశాలాంధ్ర - గోపాలపురం : రజకుల అభివృద్ధికి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి చిలకలపల్లి కట్లయ్య కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో రజకులకు దోబీ ఘాట్స్ విశ్రాంతి భవనాలను నిర్మించాయని గత నాలుగు సంవత్సరాలుగా రజకులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రజకుల అభివృద్ధి నిమిత్తం జీవో నెంబర్ 111 ద్వారా విశ్రాంతి భవనాలకు మూడు లక్షలు ధోబి గాట్లకు పది లక్షల చొప్పున ఇస్తామని జీవో విడుదల చేశారు కానీ నేటికీ వాటి మరమత్తులకు నిధులు మంజూరు కాలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల రజక కుటుంబాలు ఉన్నాయని ప్రభుత్వం వారి సంక్షేమానికి నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ముబై గోదావరి జిల్లాల రజక సంఘం అధ్యక్షులు చింతడ శ్రీనివాసరావు, రజకనేతలు కడేల్లి సుబ్బారావు, లింగాల కొండయ్య, చించినాడ జ్యోతి, చించినాడ వరలక్ష్మి, పాలవెల్లి రాము, మంగ తదితరులు పాల్గొన్నారు.

చిన్నంపేటలో ఇసుక అక్రమతవ్వకాలు నిజమే

విశాలాంధ్ర-చాట్రాయి: చిన్నంపేటలోని తమ్మిలేరు పరివాహక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ తవ్వకాలు జరిగిన మాట నిజమేనని చాట్రాయి ఎంపీడీవో మురళీమోహన్ నిర్ధారించారు. రెండు రోజుల క్రితం చందంపేటలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లుకొంత మంది చేసిన ఆరోపణలు రావడమే కాకుండా ఎంపిడిఓ కి చెప్పే తవ్వకాలు చేస్తున్నట్లు ప్రచారం లోకి రావడంతో ఆగ్రహించిన ఎంపిడిఓ ఎస్.మురళీమోహన్ మంగళవారం తమ్మిలేరు పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు జరిగిన ప్రాంతాలోకి స్వయంగా వెళ్ళి పరిశీలించారు. స్థానికులను విచారించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇసుక తవ్వకాలకు ఏవిధమైన అనుమతులు లేనిచోట ఇసుక తవ్వకాలు జరిపారన్నారు. ఇసుక కూడా చాలా నాశిరకంగా వుందన్నారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం : అనంతరం రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించడానికి వెళ్లారు. ఇసుక గుట్టలను పరిశీలించారు. సిమెంట్ కట్లను పరిశీలించారు.ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తో మాట్లాడుతూ అసలు ఇసుక ఎక్కడ నుంచి వస్తుందో మీకు తెలుసా లేదా.. ఏనిబంధనలుప్రకారం ఈ రోడ్డు పోస్తున్నారు మెజర్మెంట్ ఏమిటి...? ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే నిర్మాణాలకు నాశిరకంగా వుంటే ఏమి జరుగుతుందో మీకు తెలుసా...? మీరు చేసే ఉద్యోగం ఏమిటి ఎక్కడ...? ఎవరోచెప్పిన మాటలు విని తలవంచుకొని ఉంటే మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈకేవైపీ తప్పనిసరి



విశాలాంధ్ర - ముసునూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి రైతు తాము పండించిన పంట తప్పనిసరిగా ఈక్రాప్ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని గుళ్లపూడి ,లోపూడి,చెక్కపల్లి గ్రామాల్లో పండిస్తున్న మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాప్ చేయించుకుంటే రైతులకు కలిగే ప్రయోజనాలను తెలియపర్చారు. ముసునూరు మండల వ్యవసాయాధికారి సి.హెచ్ శ్రీనివాసరావు, రెవిన్యూ ,వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పుల్వామా అమర జవాన్లకు నివాళులు

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు పట్టణ పరిధిలోని జీ.వీ.యస్.వీ.ఆర్.యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పుల్వామా అమర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముచ్చర్ల వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఫిబ్రవరి14, 2019 వ సంవత్సరంలో జమ్మూ కాశ్మీర్ పుల్వామాలో ఉగ్రమూకలు దాడి చేశాయని, ఈ దాడుల్లో 40 మంది భారత వీర జవాన్లను పొట్టన పెట్టుకున్నారన్నారు. వారి త్యాగాలను గుర్తుకు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న భారతమాత ముద్దుబిడ్డలైన వీర జవాన్లకి ఘన నివాళు లర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చల్లా వెంకటాదినారాయణ, కోశాధికారి మాఘం నారాయణ, ఆర్. శ్రీరామచంద్రమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.